నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

ఆదివారం | డిసెంబర్ 08, 2024 | www.navatelangana.com

అంగన్‌వాడీ టీచర్‌లను ప్రీ ప్రైమరీ టీచర్‌లుగా గుర్తించాలి

- కనీస వేతనం రూ.2600 చెల్లించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-మద్నూర్




అంగన్‌వాడీ టీచర్లను ప్రీ ప్రైమరీ టీచర్లుగా తీసుకొని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడీలు కోరారు. అంగన్‌వాడీ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మంత్రికి శనివారం వినతిపత్రం అందజేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు ఒక లక్ష అమలు చేస్తూ జీవోను జారీ చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ ఆయా పోస్టులను అర్హులైన వారితో ప్రమోషన్లు ఇచ్చి ట్రాన్సర్ చేసే విధంగా నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. మద్నూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ యూనియన్ నాయకురాలు చంపాబాయి తదితరులు కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు

బీఎస్ఎన్ఎల్ సేవలకు స్వల్ప అంతరాయం

- భగీరథ పనులతో వైర్‌లు తెగి నిలిచిన ఇంటర్నెట్, ఫోన్ సేవలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్‌లో బీఎస్ఎన్ఎల్ సేవలకు శనివారం కొద్ది సేపు అంతరాయం నెలకొంది. ఇంటర్నెట్‌తో పాటు ఫోన్ సేవలు సైతం నిలిచిపోయాయి. దీంతో పలువురు వినియోగదారులు కార్యాలయానికి వచ్చి వాకబు చేసి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. మధ్యాహ్నం 12 గంటల 40 నిమిషాల తర్వాత నెట్వర్క్ సమస్య తలెత్తింది. ఈ విషయమై అధికారులను ఆరా తీయగా.. డిచ్‌పల్లి నుంచి సదాశివనగర్ వరకు మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో భాగంగా బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ కేబుళ్ల కట్ అయినట్టు తెలిపారు. అధికారులు హుటాహుటిన స్పందించి టీమ్‌లను పంపించి పనులు చేయించడంతో మూడు గంటలల్లో పునరుద్ధరించారు.

ప్రాచీన కట్టడాలు కాపాడుతాం



నాగిరెడ్డిపేట్‌లోని పోచారం ప్రాజెక్టులో బోటుషికారు చేస్తూ..

- పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- కామారెడ్డి జిల్లాలో అనేక పర్యాటక కేంద్రాలు
- జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన
- పలు పర్యాటక కేంద్రాల పరిశీలన.. అభివృద్ధికి నిధుల కేటాయింపు

నవతెలంగాణ-విలేకరులు



జుక్కల్ కౌలాస్ కోటను సందర్శిస్తున్న మంత్రి జూపల్లి.. ఆయన వెంట ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రాచీన కట్టడాలు తెలంగాణ అస్తిత్వానికి, సాంస్కృతికి చిహ్నాలని వాటిని కాపాడుతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. కామారెడ్డి జిల్లాలో అనేక ప్రాచీన కట్టడాలు ఉన్నాయని, వాటిని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. శనివారం మంత్రి కామారెడ్డి జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో పర్యటించారు. ముందుగా నిజాంసాగర్ ప్రాజెక్టును, జుక్కల్‌లోని కౌలాస్ కోటను సందర్శించి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. అనంతరం మద్నూర్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతర మద్నూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు. తర్వాత లింగంపేట్‌లోని మెట్లబావి, నాగిరెడ్డిపేట్‌లోని పోచారం ప్రాజెక్టును సందర్శించారు. పూరాతన కట్టడాలను పరిశీలించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నిధులు సైతం మంజూరు చేయనున్నట్టుతెలిపారు.

నిజాంసాగర్‌కు పూర్వవైభవం తెస్తాం : మంత్రి

నిజాంసాగర్ : వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్‌లో భాగంగా మంత్రి నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన, గోల్ బంగ్లా, గుల్‌గస్తె బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్ కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్టు అధికారులు మంత్రికి వివరించారు.

ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం నిజాసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌ను సందర్శించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని తెలిపారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునికరిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, మండల రెవెన్యూ అధికారి బిక్షపతి, పిట్లం వ్యవసాయ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్, మండలం అధ్యక్షులు మల్లికార్జున్, భాస్కర్ రెడ్డి, పర్యాటక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌలాస్ కోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం : మంత్రి


జుక్కల్ : జుక్కల్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన పురాతన నిర్మాణమైన కౌలాస్ కోటను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం సందర్శించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో కలిసి సందర్శించారు. మెట్ల మార్గంలో కాలినడకన కోట మీదకు చేరుకున్నారు. కోటలోని పురాతన కట్టడాలు, రాజముద్రలు, భారీ ఫిరంగులు, బురుజులు, దేవాలయాలు మొదలగు వాటిని మంత్రి పరిశీలించారు. కోట విశిష్టత, ప్రాముఖ్యతలను కౌలాస్ కోట వంశీయులు మంత్రికి వివరించారు. 12వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన ప్రాచీనమైన ఈ కోట ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని, మరమ్మతులు చేపట్టి కోటకు పూర్వ వైభవం తీసుకురావాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంత్రికి అదేవిధంగా కౌలాస్ నాలాపై వంతెన నిర్మించాలని విన్నవించారు. ప్రాచీన కట్టడాలు, పురాతన నిర్మాణాలు, కళాఖండాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు..కోటలోని శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలకు మరమత్తులు చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు..



జుక్కల్‌లోని కౌలాస్ కోటలో ఫిరంగిని పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే



నిజాంసాగర్ ప్రాజెక్టు సందర్శించిన మంత్రి



లింగంపేటలోని మెట్లబావి గురించి మంత్రికి వివరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, కలెక్టర్ ఆశిష్

మెట్లబావి అబ్బురపరిచింది

లింగంపేట్ : నాగన్న గారి మెట్ల బావి అబ్బురపరిచిందని, పర్యాటకంగా మరింతగా అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న గారి మెట్లబావిని శనివారం సాయంత్రం సందర్శించారు. ముందస్తుగా బావి సమీపంలోని మహిళా సంఘాలు ఏర్పాటుచేసిన స్టాల్ ను ఆసక్తితో తిలకించారు. గిరిజనుల సంప్రదాయం వారి వస్తువులు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం మెట్ల బావి చారిత్రక కట్టడాలను ఆసక్తితో తిలకించారు. చారిత్రక కట్టడాలమైన మెట్ల బావి పూర్తి వివరాలను ఎమ్మెల్యే మదన్ హన్ రావు ను అడిగి తెలుసుకున్నారు. చారిత్రక కట్టడం నేటి వరకు చెక్కుచెదరలేదన్నారు. ఇన్ఫోసిస్ సంస్థ వాటర్ రైన్ పాల్ సంస్థలు ముందుకొచ్చి శిథిల వ్యవస్థకు చేరుకున్న మెట్ల బాయికి రూపు రేఖలు తీసుకొచ్చారని ఎమ్మెల్యే మంత్రి కి వివరించారు. మెట్ల బాయి కళా నైపుణ్యం అబ్బురపరుస్తుందన్నారు. ఆయన వెంట ఆర్డీవో ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, మాజీ జెడ్పిటిసి ఏ ఎల్ ఇ డ శ్రీలత సంతోష్ రెడ్డి, డిఆర్డిఓ పిడి సురేందర్, ఎమ్మార్వో నరేందర్, ఎంపీడీవో నరేష్, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోచారం ప్రాజెక్టు అభివృద్ధికి రూ.2.50 కోట్లు

నాగిరెడ్డిపేట్ : పోచారం ప్రాజెక్టును రెండున్నర కోట్లతో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పోచారం ప్రాజెక్టును పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేసి నాలుగు బోట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోచారం ప్రాజెక్టును ఇంకా అభివృద్ధి చేయడానికి ప్రైవేట్ సంస్థలతో మాట్లాడుతున్నామని తెలిపారు. ప్రాజెక్టు వద్ద రెస్టారెంట్లు ఏర్పాటు చేసి కళ్యాణ మండపాలు ఏర్పాటు చేసి బర్త్ డే పార్టీలు పెళ్లిళ్లు జరిగే విధంగా ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని అన్నారు.

త్రి లింగ రామేశ్వర ఆలయానికి మూడు కోట్లు : ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలో చరిత్ర కలిగిన త్రి లింగ రామేశ్వర ఆలయానికి మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు తెలిపారు. మూడు కోట్ల రూపాయలతో ప్రహరీ గోడ రాజగోపురం ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు తగిన వసతులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దివిటికిష్టయ్య, నాగిరెడ్డిపేట్ క్రమ శిక్షణ సంఘం సభ్యులు రామచంద్ర రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు ఇమామ్, యూత్ అధ్యక్షులు శ్రీరాం గౌడ్, నాయకులు విక్రాంత్ రెడ్డి, విట్టల్ రెడ్డి, కులము హుస్సేన్, షాహిద్ పాషా, ఫరూక్ సాబ్, తదితరులున్నారు.

ఆర్మూర్ మంగళ శ్రీను.. పైడి రాకేష్‌రెడ్డి

- బీజేపీ నాయకులు అవాకులు, చెవాకులు పేలొద్దు
- కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల్ చారి



మాట్లాడుతున్న వేణుగోపాల్ చారి

నవతెలంగాణ-కంఠేశ్వర్

బిజెపి నాయకులు మతిలేకుండా మాట్లాడుతున్నారని మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల్ చారి విమర్శించారు. మంత్రులపై అవాకులు, చెవాకులు పేలే ముందు.. కేంద్రం నుంచి తమ తమ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉద్యమ సమయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేశ్ రెడ్డి స్మగ్లింగ్ చేసుకుంటూ ఎక్కడో ఉన్నాడని, నాటి ఉద్యమంలో పాల్గొన్న కోమటిరెడ్డివెంకటరెడ్డిపై మాట్లాడటం సరికాదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, సహకార యూనియన్ లిమిటెడ్ కార్పోరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మంగళం శ్రీనుగా ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి వ్యవహరించారని దుయ్యబట్టారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడ చైర్మన్ కేశ వేణు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాల్ హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలు ఉన్నా కూడా ప్రత్యేక నిధులు తీసుకురావడం లేదని, తెలంగాణ ఏర్పాటు సమయంలో కుదుర్చుకున్న రిఆర్గనైజేషన్ ఆక్ట్ ద్వారా రావాల్సిన నిధుల గురించి మోడీతో బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడడం లేదు అని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాకు అమత్ స్కీం ద్వారా 18 ట్యాంకులతో 215 కోట్ల రూపాయలతో పైప్ లైన్ నిర్మించి ప్రతి ఇంటికి కలెక్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని, అదేవిధంగా 168 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించే దిశగా ప్రాణాలిక రూపొందిస్తుంది అని ,ఎన్నికల్లో బిజెపి పసుపు బోర్డు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదని కానీ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రెండు పత్తి పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రోజు పేపర్లో కనబడాలని ఆత్రుతతో ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో గౌరవ వ్యక్తులపై విమర్శలు చేస్తున్నాడని, జిల్లాకు మంత్రి వస్తే కడుపు కిందికి వంగి దండం పెట్టే రాకేష్ రెడ్డి మంత్రి చాంబర్ ను ముట్టాడిస్తాడని చెప్పడం ఆయన బుద్ధిలేనితనానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్ జిల్లా సేవల అధ్యక్షులు సంతోష్ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్,దాత్రిక భాస్కర్,ముష్న పటేల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు నిఖిల్ రెడ్డి, హరీష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు కోసం చిమ్మచీకట్లో విద్యార్థుల పడిగాపులు

- 4 గంటలకు స్కూల్ మూసివేస్తే.. 7 గంటల వరకూ రాని బస్సు
- రాత్రి వేళ చలికి వణుకుతూ బిక్కుబిక్కుమంటూ బస్సు కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



రాత్రి వేళ.. చీకట్లో చలికి వణుకుతూ బస్సు కోసం ఎదురుచూస్తున్న బాలబాలికలు

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు బస్సు కోసం చిమ్మచీకట్లో పడిగాపులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. స్కూల్ 4 గంటల వరకు అయిపోతుండగా.. బస్సు కోసం రాత్రి 7 గంటల వరకు ఏకంగా 3 గంటల పాటు ఎదురు చూస్తున్నారు. అక్కడి ప్రాంగణం చిమ్మచీకట్లు అలుముకోవడంతో బిక్కుబిక్కుమంటూ బస్సు కోసం ఎదురుచూస్తున్నారు.

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో మాటూర్, మాసన్ పల్లి, తాండూర్ , జలాల్పూర్ గ్రామాలకు చెందిన సుమారు 40 మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తూ చదువుకుంటారు. అయితే సాయంత్రం వేళ తమ తరగతులు పూర్తయి బస్సు కోసం వచ్చి ఎదురు చూస్తుండగా ఎంతకూ రావట్లేదు. శనివారం సైతం రాత్రి ఏడు గంటల అవుతున్నా బస్సు రాకపోవడంతో బస్సు కోసం రోడ్డుపైన చీకట్లో విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. ఆదర్శ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఉదయం ఒక ట్రిప్పు సాయంత్రం ఒక ట్రిప్పు బస్సును ఏర్పాటు చేశారు. కానీ గత కొన్ని రోజులుగా సాయంత్రం వేళ వచ్చే బస్సు ఆలస్యంగా రాత్రి 7 గంటలు దాటిన తర్వాతే వస్తుంది. దీంతో విద్యార్థులు చీకట్లో భయభయంగా బస్సు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ అధికారులు ఈ విషయమై చొరవ చూపి విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సును పంపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

దేశ రక్షణకు సైనికుల శ్రమ వెలకట్టనిది

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

దేశ రక్షణ కోసం సైనికులు శ్రమిస్తున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి శనివారం ప్రారంభించారు. మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్స్, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్, వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, యం.దివాకర్‌రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

మంత్రి పర్యటన వేళ.. పలువురు కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

- పలువురు బీజేపీ నాయకులను సైతం

నవతెలంగాణ-నిజాంసాగర్/మద్నూర్/బిచ్కుంద



మంత్రి పర్యటన వేళ.. నిజాంసాగర్ మండలంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి చీకోటి జయ ప్రదిప్‌ను అరెస్టు చేసి బాన్సువాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సొంత పార్టీ నాయకులనే అరెస్టు చేయడంపై స్థానికంగా కార్యకర్తలు ఆశ్చర్యపోయారు.

పలువురి ముందస్తు అరెస్టు

మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన, మద్నూర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం పర్యటించగా మంత్రి పర్యటనలో భాగంగా పోలీసులు పలువురు నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు అరెస్టు అయిన వారిలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయిన సంగమేశ్వర్‌తో పాటు బిజెపి మండల అధ్యక్షులు తెప్ప తుకారాం జిల్లా నాయకులు అరుణ్ పటేల్ ను అరెస్టు చేశారు.

బిచ్కుంద : జుక్కల్ నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన నేపథ్యంలో బిజెపి, బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటని బీజేవైఎం కామారెడ్డి జిల్లా సెక్రెటరీ శేట్పల్లి విష్ణు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 06 హామీలు 66 మోసాలు నెరవేర్చిన తర్వాతనే పర్యటన చేయాలని కోరుతున్నామన్నారు. లేనియెడల ఇకముందు ఏ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరైనా పర్యటనలు చేస్తే కచ్చితంగా బీజేవైఎం అడ్డుకోవడానికి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. బీజేవైఎం మండల అధ్యక్షులు బుడాల గంగారాజ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ దేశయి, ఉపాధ్యక్షులు ధన్నుర్ విఠల్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లు దేశాయ్, నాయకులు, ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- 2వ రోజు కొనసాగిన శాంతియుత రిలే నిరసన దీక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజు కోరారు.. శనివారం నిర్వహించిన శాంతియుత రిలే నిరసన దీక్ష రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ.. గత 15 సంవత్సలుగా విధులు నిర్వర్తిస్తున్నాము. విద్యాశాఖలో కీలకంగా ఉంటూ విద్యాభివద్ధికి తమ వంతు కషి చేస్తున్నామన్నారు.రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నాము. అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికి నేటి వరకు మేము ఉద్యోగ భద్రతకు నోచుకోవడం లేదు. (ఒడిశా, హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో క్రమబద్ధీకరణ జరిగినది), కనీస వేతన స్కేలు అమలు చేయడం లేదు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య / ప్రమాద భీమా సౌకర్యాలు కూడా లేవు. మేమంతా నిరుపేద, దిగువ మధ్యతరగతి, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారము అని తెలియజేశారు. ఆర్థిక, సామాజిక స్థితిగతులను దష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అశ్రఫ్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, ప్రధాన కార్యదర్శి భూపేందర్, కోశాధికారి ప్రసాద్, మహిళ అధ్యక్షురాలు గంగామణి, పెద్ద సంఖ్యలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ముప్కాల్
మండల కేంద్రానికి ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం మండల కేంద్ర శివారులో ఉన్న అనువైన ప్రభుత్వ భూములను జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ పరిశీలించిన స్థలాన్ని ఉన్నతాధికారులకు నివేదికను పంపి వివరాలు తెలియజేస్తామని అన్నారు. ఆయన వెంట పోచంపాడ్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రాకేష్, క్లస్టర్ ఇంచార్జ్, స్థానిక రెవిన్యూ సిబ్బంది, గ్రామ పరిరక్షణ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-రెంజల్
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులలోపే ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముబీన్ ఖాన్ స్పష్టం చేశారు. సాటాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమం, ప్రజా సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక సాయం అందజేత లాంటి పథకాలను అమలు చేశారని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా మండలంలో 10 లక్షల 13 వేల రూపాయల చెక్కులను 25 మంది లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జి.సాయి రెడ్డి, సి హెచ్ రాములు, ధనుంజయ్, జావీదొద్దీన్, ఎమ్మెల్ రాజు, ఓ మోహన్, గోసుల శ్రీనివాస్, నీలా గ్రామ అధ్యక్షులు సోక్కుల సాయిలు, బీ రవి, కుద్దూస్, నరసయ్య, యువజన నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- మండల బీజేపీ నాయకులు
- బోధన్ ఏసీపీకి వినతి

నవతెలంగాణ-ఎడపల్లి
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మధ్య పెడుతూ 6 అబద్ధాలు 66 మోసాలకు నిరసనగా రేపు ఉదయం ఎడపల్లి నుండి బోధన్ వరకు జరిగే బైక్ ర్యాలీ అనుమతి కోసం బోధన్ ఏ సీపి శ్రీనివాస్‌ను కలిశారు. ఏసిపిని కలిసిన వారిలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్,ఎడపల్లి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్, సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్), జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్ నాయకులు గంగాధర్ ఉన్నారు.

బ్రిలియంట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
పదవ తరగతి పరీక్ష రుసుం వెయ్యి రూపాయలు తీసుకున్న బ్రిలియంట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని టీజీవిపీ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి.కళ్యాణ్, ఏఐపిఎస్యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్ అన్నారు. శనివారం డీఈఓ కార్యాలయంలో బ్రిలియంట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పదవ తరగతి విద్యార్థుల నుంచి వెయ్యి రూపాయలు వసూలు చేసిన బ్రిలియంట్ పాఠశాల యజమాన్యం పై చర్యలు తీసుకుంటూ అదనంగా తీసుకున్న పరీక్ష రుసుం తిరిగి చెల్లించాలని అన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐపిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాకూర్, టీజీవిపీ నగర నాయకులు మనోహర్ ఏఐపిఎస్యు నగర నాయకులు గణేష్ సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు కోనసముందర్ విద్యార్థులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని కోన సముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మధుపాల్ తెలిపారు. తిరుమనపల్లిలో జరిగిన టోర్నమెంట్ లో అత్యంత ప్రతిభ కనపరిచిన పాఠశాలకు చెందిన విద్యార్థులు గణపురం రాజవర్ధిని, కే. నీక్షిత్ కుమార్ ఇరువురు రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 9,10,11 తేదీలలో కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అండర్ 14 రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు గణపురం రాజవర్ధిని, కే. నీక్షిత్ కుమాం లను ప్రధానోపాధ్యాయులు బి.మధుపాల్, గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు కంతి సాయన్న, పోతన్నంక రాజ గంగారం, భూమయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు నస్రిన్ బేగం, మౌనిక, ఉపాధ్యాయుల బందం అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభను ప్రదర్శించి పాఠశాలకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

14మందికి ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని హాస కొత్తూర్ గ్రామంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కషితో 14 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం చెక్కులు మంజూరైనట్లు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెడ్డు కిరీటి తెలిపారు. 14చెక్కులకు గాను రూ. లక్ష 85 వేల విలువైన ఆర్థిక సహాయం చెక్కులు మంజూరైనట్లు చెప్పారు. ప్రశాంత్ రెడ్డి చొరవతో మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ప్రతి ఒక్కరికి ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెడ్డు కిరిటి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, చౌట్ పల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు నోముల నరేందర్, కోటగిరి వెంకటేష్, కట్ట చిరంజీవి, గడ్డం భూమన్న, బంగ్లా ప్రవీణ్, జంగం మహేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని సంక్షేమ పథకాలు

- రాష్ట్ర అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్
- ఏర్గట్లలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు


కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాల్లో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల
మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాస వేణుగోపాల్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి సంవత్సరం పూర్తి అయిందని, ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలతో పాటు, అనేక సంక్షేమ పథకాలను అమలుచేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని ఆందోళన చెందవద్దని అన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి, డీసీసీ డెలిగెట్ గడ్డం జీవన్, కిసాన్ ఖేత్ మండలాధ్యక్షులు ముస్కు మోహన్ రెడ్డి, నాయకులు బద్దం లింగారెడ్డి, కురాకుల బొర్రన్న, దండేవోయిన సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

- సీఎం కప్ క్రీడలు ప్రారంభం


కమ్మర్‌పల్లి: క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు


రెంజల్: క్రీడాలను ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్/కమ్మర్‌పల్లి
విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడల్లో యువత ముందుకు సాగాలని శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభమైన క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల్లో రాణించినప్పుడే శారీరక, మానసిక ధృడత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే పోటీ తత్వం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం టాస్ వేసి క్రీడలను ఆయన ప్రారంభించారు. వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన జట్లను ఆయన పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు భూమాయప్ప, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు టి సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్, గ్రామ కార్యదర్శి రాజేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సీఎం కప్ క్రీడా పోటీలు శనివారం ప్రారంభమైనట్లు మండల విద్యాధికారి ఆంధ్రయ్య తెలిపారు. మండలంలోని హాస కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. గ్రామస్థాయిలో రెండు రోజులపాటు ఈ సీఎం కప్ పోటీలు జరుగుతాయని, ఈనెల పది నుంచి మూడు రోజులపాటు మండల స్థాయిలో పోటీల నిర్వహణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కష్ణ కుమార్, పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి నర్సయ్య, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మాధురి, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

నాగపూర్‌లో....
మండలంలోని నాగాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి సీఎం కప్ మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో పాల్గొనే విద్యార్థుల ఎంపిక పూర్తయినట్లు ప్రధానోపాధ్యాయులు కిషన్ తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ నాగభూషణం, మండల యూత్ ఇంచార్జ్ బాలు కుమార్, గ్రామ యూత్ ఇంచార్జి కార్తీక్ ఆధ్వర్యంలో పోటీలో పాల్గొన్న విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కప్పదండి అశోక్, గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు రాథోడ్ సాగర్, కోశాధికారి పాలెపు రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాసకొండ బీర మల్లయ్య, బట్టు కిషన్, అభిషేక్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలతో పరిశోధనా దృక్పథం

- బాల వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించిన విద్యార్థులు


జక్రాన్‌పల్లి: విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు,


నవీపేట్‌లో...

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/ నవీపేట్
జిల్లా స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో చింతలూరు విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషించిందని చింతలూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు లచ్చన్న అన్నాడు. నిజామాబాద్ ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనను శనివారం జెడ్‌పిహెచ్ఎస్ చింతలూరు విద్యార్థులు సందర్శించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు సైన్స్, సామాజిక శాస్త్రం, గణిత శాస్త్రం, జీవశాస్త్ర సంబంధిత ప్రదర్శనలను తిలకించారు. ప్రదానోపాధ్యాయులు లచన్న ప్రోత్సాహంతో ఫిజిక్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు వివిధ ప్రయోగాలను వివరించి, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ సిద్ధాంతాలను అవగాహన కల్పించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గణితంతో సంబంధించిన ప్రదర్శనలను విద్యార్థులకు వివరించి, అనేత ప్రశ్నలపై స్పష్టతనిచ్చారు. సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు సంబంధిత సబ్జెక్టుల ప్రదర్శనల గురించి వివరించారు. గణిత ఉపాధ్యాయుల గణిత నైపుణ్యాలను మెరుగుపరిచేలా ప్రదర్శనలను నిర్వహించారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం చింతలూరు గ్రామాభివద్ధి వారు ఏర్పాటుచేశారని, వారికి విద్యార్థుల తరఫున ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు. కార్యాక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, గంగారాం, బలిరాం, ఉమాదేవి, సంజీవ్ కుమార్ పాల్గొన్నారు

నవీపేట్ : మండలంలోని శివతాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిజామాబాద్‌లో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఇన్‌స్పైర్, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ బాల వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థులు తిలకించడం వల్ల విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల పట్ల అభిరుచి పెరగడమే కాక సైన్స్ పట్ల మక్కువ, పరిశీలన శక్తి పెరగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాజు, పావని పాల్గొన్నారు.

మెనూ చార్జీలు పెంచకుండా
నాణ్యమైన భోజనాన్ని ఎలా పెడతారు?



మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
మెనూ చార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాన్ని ఎలా పెడతారని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని ప్రశ్నించారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ 2వ జిల్లా మహాసభ నిజామాబాద్‌లో శనివారం నిర్వహించారు. ఈ మహాసభకు బైరి సాయమ్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 20 వేల పైచిలుకు పాఠశాలలో 54 వేలమంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారని, నాణ్యమైన భోజనం బడుగు, బలహీన వర్గాల పిల్లలకు పెడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాల్లో, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంచి పేరు తీసుకురావటంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కానీ ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస గుర్తింపు ఇవ్వకుండా విద్యార్థులకు సరిపడా కార్మికుల సంఖ్యను పెంచకుండా కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా, మెనూ ప్రకారం చార్జీలు పెంచకుండా కార్మికుల శ్రమను దోచుకోవటంతో పాటు ఆర్థికంగా అప్పుల పాలు చేసే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒక ప్రాంతంలో ప్రభుత్వం పంపిన నాణ్యత లేని బియ్యం వల్ల పిల్లలు అనారోగ్యం పాలో అవుతే దానిపై విచారణ జరపకుండా మధ్యాహ్న భోజన ఏజెన్సీలను తొలగించడానికి పాల్పడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఒక టీ తాగాలంటే 10 రూపాయల ఖర్చు అవుతున్న పరిస్థితుల్లో ఆరు రూపాయలకు నాణ్యమైన భోజనాన్ని ఏరకంగా వండి పెడతారని ప్రశ్నించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయల మెనూ చార్జి పెంచడంతోపాటు ఎన్నికల హామీలో భాగంగా 10వేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని ఆశ, అంగన్వాడి కార్మికుల వలే మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫారాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య , సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, మధ్యాహ్న భోజనం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, నాయకులు, 24 మండలాల మధ్యాహ్న భోజన నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల బతుకులు అగమ్య గోచరం

- వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు
- ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి గంగాధర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి
జిల్లా వ్యాప్తంగా పంచాయితీ కార్మికులుగా సంవత్సరాల నుంచి పనిచేస్తున్నా సఫాయి, వాటర్ మెన్, ఎలక్ట్రిషన్, అటెండర్, కారోబార్లకు సరిగా వేతనాలు చెల్లించడం లేదని, వారి బతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాయని ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి గంగాధర్ అన్నారు. శనివారం మండలంలోని మెంట్రాజ్ పల్లి గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరం గడిచిన కార్మికుల ఇబ్బందులు అలాగే ఉన్నాయని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు, పర్మినెంట్, ఈఎస్ఐ లేకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీ నేరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి 26వేల వేతనం ఇవ్వాలని కోరారు. జీపీ కార్మికులకు జీతాలు ఇవ్వాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13న ఆందోళనలు చేయక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో కారోబర్ల సంఘం అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ ఉద్దిన్, సాయిలు ,శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు చట్టాలపై శిక్షణ

నవతెలంగాణ-బోధన్
రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీ నర్సయ్య ఆదేశాల మేరకు శనివారం బోధన్ కోర్టు ప్రాంగణంలో పోలీసు అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో భారతీయ న్యాయ సంహిత చట్టం 2023 విచారణ విధానం గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య వివరించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత చట్టం-2023 గురించి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి వివరించారు. అలాగే భారతీయ సాక్ష్య అదినియం న్యాయం చట్టం 2023 గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ రావ్ వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ సీఐ వెంకట్ నారాయణ, రుద్రూర్ సిఐ ఆర్ కష్ణ, రెంజల్ ఎస్ఐ సాయన్న, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఆర్. గంగాధర్, బోధన్ ఎక్సైజ్ ఎస్ఐ ఎండీ జలీలుద్దీన్, బోధన్ కోర్టు పోలీస్ కానిస్టేబుల్ , ఎక్సైజ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ప్రదర్శన


మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-ఏర్గట్ల
రాబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా శనివారం ఏర్గట్ల ఎంపిడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన చేపట్టినట్టు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 12 లోపు తెలపాలని, వాటన్నింటిని సరిచేసిన అనంతరం తుది పోలింగ్ కేంద్రాల జాబితా 17న జిల్లా కలెక్టర్ ద్వారా ఖరారు కావాల్సి ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శివ చరణ్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దుకాణాలను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు


దుకాణంను సీజ్ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-బోధన్
బోధన్ పట్టణంలో గల మున్సిపల్ దుకాణాల సముదాయంలో గడువు ముగిసిన బల్దియా మడిగెలను శనివారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపాలిటీ ద్వారా 26 మడిగెలను నిర్మించారు. ఈ మడిగెలు 25 సంవత్సరాల కాలపరిమితికి గాను 2024 మార్చి నెలతోనే గడువు ముగిసింది. గత ఆరు నెలలుగా టెండర్లను పిలిచేందుకు దుకాణ సముదాయాలను ఖాళీ చేయాలనీ మున్సిపల్ అధికారులు వ్యాపారస్థులకు సమాచారం ఇచ్చారు. మూడు సార్లు నోటీసులు సైతం ఇచ్చారు. అయినా మడిగెలు ఖాళీ చేయక పోవడంతో మున్సిపల్ అధికారులు పోలీసుల సమక్షంలో మడిగెలను సీజ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, మేనేజర్ ఫారుఖ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మీర్జా అజ్మతుల్లా బేగ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

కుల, మత బేధాలు లేని సమ సమాజం కోసం కృషి చేద్దాం

- అంబేద్కర్ వర్ధంతి నివాళులు


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
భారత రాజ్యాంగ నిర్మాత, దీనజన బంధువు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఇజ్రాయిల్‌లో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆఫ్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తు లు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు నీరడి ప్రేమానందు(వెంకటాపూర్) మాట్లాడుతూ ఇజ్రాయిల్ లో ఉన్న అంబేద్కర్ వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు, తరతరాలుగా ఊరికి దూరంగ అంటరాని బానిస బతుకులు బతికిన జాతులకు వెలుగులు పంచి బడుగు బలహీన ఆదివాసీ వర్గ ప్రజలకు హక్కులు కల్పించి ఆధిపత్య శక్తులతో చివరి శ్వాస వరకు పోరాడి అందరివాడిగా చరిత పుటల్లో చిరస్థాయి గా అంబేద్కర్ నిలిచారని వారు కొనియాడారు. సాటి మనుషుల పట్ల హీనమైన రీతిలో సాగించిన దుర్మార్గ దురాచారాలను మంటల్లో తగలేసి భారత రాజ్యాంగం ద్వారా సమానత్వం ప్రసాదించిన ఆ మహనీయుని స్ఫూర్తి తో కుల, మత బేదా లు లేని సమ సమాజం కోసం కషి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆఫ్ ఇజ్రాయిల్ సభ్యులు, రతీష్ ,ఈర్గల సుమన్ కుమార్, ధీరజ్, జూల విజయ్ ,దయాలింగం, పోతె రాకేష్, జయ సూర్య , రాము, ,ప్రశాంత్ , సన్నీ, నవీన్,మహీపాల్, జైపాల్, ముత్తు తదితరులు పాల్గొన్నారు

యువజన సంఘం అధ్యక్షులుగా ధనుష్ యాదవ్

నవతెలంగాణ-ముప్కాల్
ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులుగా ధనుష్ యాదవ్ ఎన్నికయ్యారు. శనివారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన ధనుష్ యాదవ్ ఎంపిక పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి రవి, వేంపల్లి మాజీ ఉప సర్పంచ్ ఏట్టెం మహేష్, సుంకరి రాజ్ కుమార్, కిసాన్ ఖేత్ అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డిలు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
ఆదివారం | డిసెంబర్ 08, 2024 | www.navatelangana.com

ఫోన్‌లు అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

మండలంలోని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు నెలల కాలంలో పోగొట్టుకున్న ఫోన్‌లను సీఈఐఆర్ ఆప్ ద్వారా ట్రేస్ చేసి 8 మందికి వారి ఫోన్లను శనివారం ఎస్సై రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎవరైనా తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్టయితే వెంటనే సిఈఐఆర్ ఆప్ ద్వారా అప్లికేషన్ ఇచ్చినట్లయితే వాటిని ట్రేస్ చేసి బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు.



బాధితులకు ఫోన్‌లను అందజేస్తున్న ఎస్సై రాజు

ఎక్సైజ్ సీఐపై మంత్రికి ఫిర్యాదు

నవతెలంగాణ-మద్నూర్

ఓ మండలంలోని వైన్స్ నిర్వాహకులు మంత్రి జూపల్లికి ఎక్సైజ్ సీఐపై ఫిర్యాదు శనివారం చేశారు. సీఐ తమకు ఇబ్బందులు పెడుతున్నాడని బెల్టు షాపులపై కేసులు చేస్తున్నారని, పర్మిట్ రూమ్ వ్యక్తులపై కేసులు చేశాడని, డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు సీఐ ఇబ్బం దుల గురించి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారా వుకు ఫిర్యాదు చేశారు. సీఐపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. విచారణ చేపట్టి చర్యటు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు.


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న పలువురు

రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం..

- పదవులు రావడం సహజం..
- సమర్థవంతంగా, అంకితభావంతో పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలి
- మద్నూర్ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-మద్నూర్

రైతు సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎక్సైజ్‌శాఖ, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ల పదవులలో పారదర్శకత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటర్వ్యూ పద్ధతిలో అభ్యర్థులను ఎంపిక చేసి ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును మంత్రి అభినందించారు. మద్నూర్ మండల కేంద్రానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి 305 కోట్లు మంజూరు కాగా పాఠశాల నిర్మాణానికి మంత్రి శనివారం ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం మండల కేంద్రంలోని గురు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి సమక్షంలో మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సౌజన్య రమేష్, వైస్ చైర్మన్‌గా పరమేష్ పలువురు డైరెక్టర్లకు వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా అధికారి రమ్య ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మంత్రి జూపల్లి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పదవులు రావడం సహజమని కానీ వాటిని సమర్థ వంతంగా, అంకితభా వంతో పని చేసి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచి ంచారు. మార్కెట్ కమిటీ సభ్యులు అందరూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న కరీంనగర్ జిల్లాలోని ముల్క నూరు సొసైటీని సందర్శించాలని సలహా ఇచ్చారు. సభ్యులందరూ సమిష్టి కృషితో మద్నూర్ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసి మంచి గుర్తింపు తీసుకొచ్చే విధంగా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాటు దుర్మార్గ పాలన కొనసాగించిందని, లక్షల రూపాయలు అప్పు చేయడంతో వారు చేసిన అప్పులకే మిత్తి భారమైనట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ప్రాణ త్యాగాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ప్రకటిస్తే 10 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికీ కెసిఆర్ ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు లేకుండా చేశారని అప్పులతో రాష్ట్రాన్ని దివాలాదీశారని ఆయన చేసిన లక్షలాది రూపాయల అప్పుకు ప్రతి నెల 6500 కోట్ల రూపాయల వడ్డీ కట్టవలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, టీజీ ఈ డబ్ల్యు హైడిసి అధికారులు ఎస్ ఈ జె నాగశేషు, సాయన్న, ఏఈ నాగేశ్వరరావు, తహసీల్దార్ ఎండి ముజీబ్, ఎంపీడీవో రాణి, ఎంపీవో వెంకట నరసయ్య, ఎంఈఓ రాములు నాయక్, ఏపీఎం రవీందర్, ఏపీవో పద్మ మార్కెట్ కమిటీ సెక్రటరీ రామ్నాథ్ సూపర్వైజర్ రామ్ చందర్ జుక్కల్ నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

హెచ్ఐవీ రహిత సమాజానికి కృషి చేయాలి



అవగాహన కల్పిస్తున్న వై.ఆర్.జీ కేర్ లింకు సభ్యులు

నవతెలంగాణ-దోమకొండ

ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకుని హెచ్ఐవీ రహిత సమాజాన్ని నిర్మించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు గ్రామస్థుల సహకారంతో దోమకొండ మండల కేంద్రంలోని ప్రధాన విధుల గుండా వై.ఆర్.జీ కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటీసీ కౌన్సిలర్ మేక నాగరాజు మాట్లాడుతూ.. ఐసీటీసీ, ఏఆర్టీ సేవల గురించి వివరించారు. హెచ్ ఐవీ గురించి అందరూ చర్చించి, అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాదగిరి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు తీగల తిర్మల్ గౌడ్, మాజీ ఎంపిటీసి నల్లపు శ్రీనివాస్, పీజీ హెచ్ ఎం శరత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీ కాంత్, ఐకేపీ ఏపీఎం రాజు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ కింది భాగంలో నీటి బుంగలు

- పట్టించుకోని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు
- కొన్ని నెలలుగా ఇదే లీకేజీ సమస్యలు


లీకేజీతో వృథాగా పోతున్న నీరు.. ట్యాంక్‌కు పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని చెండేగాం గ్రామంలో ఎంపీ పీఎస్ పాఠశాల ఆవరణలో ఉన్న వాటర్‌ట్యాంకు ఆర్ డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం వలన నీటి బుంగలు ఏర్పడ్డాయి. మరమ్మతులు చేయకపోవడం వలన అడుగు భాగంలో నీరు చేరి వాటర్ ట్యాంకు కూలిపోయే ప్రమాదం ఉందని పాఠశాలకు పంపించే విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వాటర్ ట్యాంకు కూలి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు స్పందించి చెండేగావ్ గ్రామం పాఠశాల ఆవరణలోని వాటర్ ట్యాంకును అడుగుభాగం లో ఏర్పడిన నీటి బుంగ లీకేజీని వెంటనే మరమ్మతులు చేసి గుంతను పూడ్చివేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-పిట్లం



ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోకి కంబాపూర్‌లో శనివారం చోటుచేసుకుంది. కాగా భార్యాభర్తలు గొడవపడి క్షణికావేశంలో భార్య ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ రాజు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్ర మీనా (25) శుక్రవారం రాత్రి అంజదా 9 గంటల సమయంలో భర్త సాయిలు తో కుటుంబ సంసార విషయంలో గొడవ జరిగింది. శనివారం ఉదయం అందాజా 11 గంటల 30 నిమిషాలకు ఇంట్లో ఎవరు లేనిది చూసి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు మృతురాలి తల్లి అంజవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారుర. మృతురాలికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తాం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

జిల్లా వ్యాప్తంగా 2024-2025 సంవత్సరం లో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ ఆఫీసర్ సలాం అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి 75 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను మోటివేట్ చేస్తున్నామని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా 86 ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో ఉన్నట్టు తెలిపారు. అన్ని కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు జనవరి ఒకటో తేదీ వరకు అదపు రుసుముతో తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 24 వరకు 1000 రూపాయల అదనపు ఫీజు జనవరి ఒకటో తేదీ వరకు 2000 రూపాయల అదనపు ఫీజుతో పరీక్ష ఫీజు తీసుకుంటున్నట్లు అయినా తెలిపారు. డిసెంబర్ ఒకటో తేదీ నుండి 95 రోజులపాటు ప్రతి కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి కళాశాలలో 90 శాతం సిలబస్ పూర్తి అయినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 2520 మంది విద్యార్థులు రెండవ సంవత్సరంలో 2392 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట అధ్యాపకులు విష్ణుతో అధ్యాపకులు ఉన్నారు.


తనిఖీ చేస్తున్న జిల్లా నోడల్ ఆఫీసర్ సలాం

నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన్న పాఠశాల బృంధం

నవతెలంగాణ-సదాశివనగర్

నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్రని ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఇటీవలే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు భానుమతి, రాజేందర్, లింగమయ్య, రాజశేఖర్, విద్యారమణ, దశరథ్, అనిత, జిజియా, వాసవి, కృష్ణప్రియలకు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో పాఠశాలలో ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యార్థులను మంచి విద్య బుద్ధులు నేర్పి ట్రిపుల్ ఐటి వంటి సంస్థలు సీటు సాధించడంలో ఉపాధ్యాయులు ఎంత కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదిగల పట్ల ప్రభుత్వం చిన్న చూపు

- ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల పట్ల చిన్నచూపు చూస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా పర్యవేక్షకులు మంతిని సామెల్ అన్నారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై రాష్ట్రంలో అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మరోవైపు వర్గీకరణ కు వ్యతిరేకంగా మాల ఎమ్మెల్యే లను ఉసిగొల్పడం ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు. అనంతరం మండల అడహాక్ కమిటీ ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా సాతెల్లి సంగమేశ్వర్ మాదిగ, కో కన్వీనర్లుగా సాతెల్లి పద్మరాజు మాదిగ, హరిజన రవి,బాయికాడి బాలరాజు,బొల్లారం నర్సింహులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ, మహిళా జిల్లా అధ్యక్షురాలు సట్టిగారి లక్ష్మి మాదిగ, సంజీవ్ బాలపోచయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-లింగంపేట్



లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి ధనలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి శనివారం సాయంత్రం పర్యటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో స్వచ్ఛందంగా చేరినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ జొన్నల రాజు, మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర నారాగౌడ్, జిల్లా దిశ కమిటీ సభ్యులు దేశ్‌ముఖ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి విజయానికి నాంది

- సీనియర్ నాయకులు జలంధర్ రెడ్డి


సీఎం కప్ వాలీబాల్ ప్రారంభిస్తున్న మాజీ ఎంపిటీసి

నవతెలంగాణ-తాడ్వాయి

ఓటమి విజయానికి నాందని మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి జలంధర్ రెడ్డి అన్నారు. శనివారం సీఎం కప్ వాలీబాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఓటమి చెందిన జట్లు నిరోత్స పడకుండా ఉత్సాహంతో క్రీడా నైపుణ్యాన్ని కనబరచాలని తెలిపారు. యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ స్థాయికి పంపెందు ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. క్రీడాకారులు ఆయా రంగాలతో పాటు క్రీడల్లో సైతం ఎదిగేందుకు ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్‌రెడ్డి, మేకల రాజు, గైని రాజలింగం, శిక్షకులు పండరిగౌడ్, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మోతెలో జన సురక్ష క్యాంపు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో శనివారం జన సురక్ష క్యాంపు కెనరా బ్యాంక్, ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ మన్నె కృష్ణ మాట్లాడుతూ ప్రజలు పొదుపును చేసుకోవాలని చేసుకునేట్టువంటి పొదుపు, ప్రైవేటు సంస్థలలో కాకుండా బ్యాంకులలో పొదుపు చేసుకోవాలని పొదుపు చేసుకోవడం కారణంగా మన దీర్ఘకాలిక లక్ష్యాలను చేరటం కోసం పిల్లల భవిష్యత్తు కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకుల పేరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే ఓటీపీలు చెప్పొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో లింగంపేట టీజీబీ బ్యాంక్ మేనేజర్ ఆముర్గం, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఎస్పీ ఆఫీస్‌కు ఫోన్ చేయండి



- ప్రజల సౌకర్యార్థం సెల్: 8712686142 నెంబర్ ఏర్పాటు : ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి , బాన్సువాడ డివిజన్ పరిదిలోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలోని ప్రజలకు సదరు స్టేషన్‌లలో సమస్యలు పరిష్కరించకుంటే ఎస్పీ ఆఫీస్ 8712686142 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్పీ సింధుశర్మ సూచించారు. ప్రతీ పోలీస్ స్టేషన్ ఎదుట ఈ నెంబర్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. స్థానిక స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోకుంటే సీఐకి, ఏసీపీకి మొదట సమాచారం ఇవ్వాలని, అయినా చర్యలు తీసుకోకుంటే ఎస్పీ కార్యాలయానికి ఫోన్ చేయాలని సూచించారు.

సదరం సర్టిఫికెట్లు రావట్లే వచ్చిన వారికి పెన్షన్ ఇవ్వట్లేదు

- వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు


సదరం సర్టిఫికెట్ ఇచ్చినా పెన్షన్ రావట్లేదని చూపుతున్న పలువురు

నవతెలంగాణ-రామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో సదరం సర్టిఫికెట్లు రావడంలేదని సదరం సర్టిఫికెట్లు వచ్చిన వారికి పెన్షన్లు రావడం లేదని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కోలా బాలరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని రామారెడ్డి మండలంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలువురు వికలాంగులు తమ ఆవేదనను తెలిపారని ఆయన అన్నారు. అధికారులు వికలాంగుల పట్ల చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఈ సమస్యలపై త్వరలోనే జిల్లా అధికారులను కలిసి మాట్లాడుతామని తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కు ల పోరాట సమితి కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు బాలిరెడ్డి, హుస్సేన్ , రామారెడ్డి మండల నాయకులు స్వామి, కిష్టయా, సుజాత, రాజానర్స్, నరేందర్, శివరాజు, సత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి మైక్‌సెట్ వితరణ

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని శివాలయానికి మైక్‌సెట్ విరాళంగా చేసినట్టు పూజారి చంద్రం శనివారం తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు రాజాగౌడ్ మైక్ సెట్ విరాళంగా అందజేశారని దీనితో నిత్యం వేదమంత్రాలు, పూజా కార్యక్రమాలకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు సాయి, రాములు, బాపురావు, నర్సింలు, ఉన్నారు.


వికలాంగుల హక్కుల వేదిక జెండా ఆవిష్కరణ


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా కూడలిలో వికలాంగుల హక్కుల వేదిక జెండాను సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ ఎగరవేశారు. శనివారం తహసీల్దార్‌కు వికలాంగుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగ సోదరులకు ఆరువేల రూపాయలు జీవన భృతి పెన్షన్ ఇస్తామనే హామీని అమలు చేయాలన్నారు. వికలాంగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారా రూ.5లక్షల రుణ సౌకర్యం కల్పించాలని తెఇపారు. చదువుకున్న వికలాంగ సోదరి సోదరులకు ప్రభుత్వ నియమాకాలలో అర్హులైన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షులు సంగప్ప ఆమద్ నారాయణ, సిహెచ్.హెూసన్న, సాయిలు, వికలాంగ సోదరి, సోదరులు ఉన్నారు.

స్కూళ్లో స్వయంపాలన దినోత్సవం


స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్య బోధన చేశారు. దీనితో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న నైపుణ్యాన్ని తెలుసుకున్నారు. భార్గవ్ కృష్ణ యశ్వంత్ శివాజీ తదితరులు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి పిడి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న ఉషశ్రీ, రెయిన్‌బో పాఠశాల చిన్నారులు

నవతెలంగాణ-రెంజల్

ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో రెంజల్ మండలం లోని ఉషశ్రీ, రెయిన్బో పాఠశాలల విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా అవార్డును అందకున్నారు. నేషనల్ ఫార్మింగ్, ట్రాన్స్పోర్ట్ కమ్యూనికేషన్‌లో ఆర్యన్, చరణ్, విలాస్, శ్రీ నిత్యలు ఈ అవార్డును గెలుచుకున్నారు. వైజ్ఞానిక రంగాల్లో చిన్నారుల ప్రతిభ వెలికి తీయడానికి తమ ఉపాధ్యాయులు సహకరించారని కరస్పాండెంట్ రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, సౌజన్యల సహకారంతో చిన్నారులు వీటిని తయారు చేశారని ఆయన పేర్కొన్నారు.


అవార్డును అందుకుంటున్న పాఠశాల విద్యార్థులు

యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పోతంగల్

ఇటీవల జరిగిన కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన పుప్పాల అభిషేక్, బాన్సువాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మన్సూర్ గెలుపొందారు. వారికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కలసి శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ కౌన్సిలర్ కాసుల రోహిత్, ఎంపిటిసి మనోహర్, అయ్యూబ్, వాజీద్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



మహిళ అదృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ అదృశ్యమైనట్టు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆరిఫ్ శనివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గంగస్థన్ ఫేస్ వన్‌కు చెందిన గట్ల విజయ (57) ఆమెకు మానసిక ఆరోగ్యం బాగాలేక చికిత్స తీసుకుంటుంది. శుక్రవారం సాయంత్రం ఆరున్నర గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్ళింది. తిరిగి ఇంటికి రాలేదు ఎక్కడ వెతికిన కనిపించలేదు. ఈ ఫోటోలో ఉన్న మహిళ కనిపిస్తే రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ 87126 59849, రూరల్ సిఐ 8712659847 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.


అదృశ్యమైన విజయ

రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలకు కేటీఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలకు తమ పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారని శనివారం కృష్ణవేణి హైస్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ తెలిపారు. విద్యార్థినులు కే.స్నేహ రెడ్డి, పి.సహస్ర గత నెల 28న ముప్కాల్ మండలంలో జరిగిన జిల్లా స్థాయి మహిళా కబడ్డీ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 1 తేది నుంచి 5 వ తేది వరకు ముప్కాల్ లో శిక్షణ శిబిరానికి వెళ్లి శిక్షణ తీసుకున్నారు. శనివారం నుంచి 10 వ తేది వరకు హైదరాబాద్ లో జరిగి రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల డైరెక్టర్లు కే. భానుచందర్, ఎ.లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు కే.గణేష్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నూతన కాంగ్రెస్ యూత్ సభ్యునికి ఘన సన్మానం


కాంగ్రెస్ యూత్ సభ్యున్ని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-మెండోరా

కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన మహమ్మద్ సలీంను బుస్సాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూత్‌పల్లి శ్రీనివాస్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు.సాయరెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాటిపల్లి రాజేశ్వర్, సామ సాయరెడ్డి, నోముల శ్రీనివాస్, నోముల గంగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు కలిగోట్ విద్యార్థిని

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కలిగోట్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.సాన్విక అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమాచారి శనివారం తెలిపారు. ఈ నెల 10 నుంచి 14 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో వారణాసిలో జరిగే అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, గ్రామ కమిటీ సభ్యులు వ్యాయమ ఉపాధ్యాయుడు యాదగిరి, ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు, అభినందించారు.

ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని సుంకిని గ్రామంలో నిజామాబాద్ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరం నిర్వహించారు. శనివారం శిబిరాన్ని కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు హనుమంతు ప్రారంభించారు. శిబిరంలో 60 పశువులకు ఉచితంగా చికిత్స, మందులు అందజేసినట్టు మండల పశువైద్యాధికారి డాక్టర్ సి. హెచ్ సురేష్ కుమార్ తెలిపారు. శిబిరంలో పశుసహాయకులు సుధీర్‌గౌడ్, విఎల్‌ఓ మంజుల, గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి, గోపాలమిత్రులు డి.సాయిలు, రాము, నాగేష్, రియాజ్, తుకారాం, నాయకులు మధవరావ్, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మెండోర

మండలంలోని సావెల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజారపు రాజేందర్ తండ్రి ఇటీవల అనారోగ్య కారణంగా మతి చెందారు విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వారి కుటుంబీకులను ఓదార్చి సంతాపాన్ని తెలియజేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు కాల్వ లక్ష్మణ్, నేలతిరుపతి, కార్యకర్తలు ఉన్నారు.

రేపు మెండోరలో సిఎం కప్ టోర్నమెంట్

నవతెలంగాణ-మెండోర

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సీఎం కప్ విలేజ్ లెవెల్ టోర్నమెంట్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఈ టోర్నమెంటులో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పూర్తి సమాచారం కోసం పిఈటి అన్వేష్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

నిజామాబాద్ రూరల్ ఆర్టీఐ అధ్యక్షుడిగా తొర్లికొండ వంశీ నియామకం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సమాచార హక్కు రక్షణ చట్టం (ఆర్టీఐ) అధ్యక్షుడిగా తొర్లికొండ వంశీ నియామకం అయ్యారు. శనివారం డిచ్‌పల్లిలో ఆయనకు ఆర్టీఐ జిల్లా జాయింట్ సెక్రెటరీ చౌకీ వెంకటేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తొర్లి కొండ వంశీ మాట్లాడుతూ సమాచార హక్కు రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని చట్టంపై గ్రామీణ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి సందర్భంగా మహిళలకు పెద్దపీట వేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందివ్వడం, మహిళలు సాధికారత కోసం ఐదు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను ఇచ్చే ప్రయత్నాలను చేస్తుందని తెలిపారు. మహిళలను లక్షాధిపతులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సంక్రాంతి తర్వాత తెలంగాణ ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందించే ప్రయత్నాలను చేస్తుందని, అందుకు కోట్ల రూపాయల నిధులతో సన్న వడ్ల సేకరణ చేపడుతుందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేసిందని, గత ప్రభుత్వం మాఫీ చేస్తామన్న నిధులు వడ్డీలకే పరిమితమయ్యాయని తెలిపారు. పూర్తిస్థాయిలో అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఉచిత బస్సు ఉచిత కరెంటు సిలిండర్ 500లకు అందిస్తుందని అన్నారు. అతి త్వరలోనే మహాలక్ష్మి పథకాన్ని కూడా అమలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్లు సైతం సక్రమంగా ప్రజలకు అందలేదని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సైతం పదో తేదీ నాటికి కూడా అందని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెల పింఛన్లతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుతానికి దక్కిందని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ నాయకుడు ముచ్చల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు, పిసిసి అధికార ప్రతినిధి వేణుగోపాల్, గోపి, అశోక్, నియోజకవర్గ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మోర్తాడ్ : మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


మాక్లూర్‌లో...

ప్రజాపాలన విజయోత్సవం

మాక్లూర్ : మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు శనివారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్, శివాజీ, సుభాష్ చంద్ర బోస్, వివేకానంద విగ్రహాలకు పూలమాల వేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకు సిలిండర్, గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రెండు లక్షల రుణమాఫీ, రూ. 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వర్తింపు, 50 వేలకుపైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రకాష్, జిల్లా పంచాయతీ సంఘటన అధ్యక్షులు గంగాధర్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, సింగిల్ విండో చైర్మన్ బి. అశోక్, శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ గుడారం శేఖర్, మాజీ చైర్మన్ దయాకర్ రావు, యూత్ అధ్యక్షులు వినోద్, మాజీ జెడ్పీటీసీ గోపాల్ నగేష్, డైరెక్టర్ కాశీనాథ్ రావు, సోషల్ మీడియా ఇంచార్జి జైల్‌సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాప్‌లో సమగ్రంగా వివరాలు నమోదు చేయాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/మెండోర

ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో దరఖాస్తుదారుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇళ్ల యాప్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పథకం అమలు కోసం స్వీకరించిన దరఖాస్తుల్లో ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాల నమోదు కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను ప్రారంభించిందన్నారు. మండలంలోని 13 గ్రామాల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కొత్తచెరువు తండా పంచాయతీలో తహసిల్దార్ కార్యాలయ రికార్డు అసిస్టెంట్ దీపక్ ఇందిరమ్మ ఇండ్ల యాప్‌తో సర్వే నిర్వహిస్తారన్నారు. గణితంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు యాప్‌లో ఉంటాయని, వారు ప్రస్తుతం ఉంటున్న ఇండ్ల వద్దకు వెళ్లి పంచాయతీ కార్యదర్శులు సమగ్రంగా వివరాలు యాప్‌లో నమోదు చేయాలని ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై పంచాయతీ కార్యదర్శులకు, తహసిల్దార్ కార్యాలయ రికార్డు అసిస్టెంట్‌కు ట్రైనర్ ఆఫ్ ట్రైనర్స్ సంతోష్, రాకేష్ శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి సదాశివ్, తదితరులు పాల్గొన్నారు.


మెండోర: శిక్షణ తరగతిలో అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ, తదితరులు

మెండోర : ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో దరఖాస్తుదారుల వివరాల నమోదుపై మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వనజ, ఇన్చార్జి తహసిల్దార్ శ్రీకాంత్ , కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ యువజన అధ్యక్షునికి ఘన సన్మానం


అధ్యక్షున్ని సన్మానించిన టిజిఎండిసి చైర్మన్

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తౌటు అరవింద్‌ను టిజిఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ అభినందిస్తూ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తౌట్ అరవింద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో యూత్ కాంగ్రెస్ బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తాను గెలుపొందడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ మండల అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, కిసాన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కపిల్, చెని నాగేష్, ప్రవీణ్‌గౌడ్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

'తిథి భోజనం' ప్రారంభం

నవతెలంగాణ-బాల్కొండ

మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తిథి భోజన కార్యక్రమం ప్రారంభించినట్లు ఎంఈఓ బట్టు రాజేశ్వర్ తెలిపారు. 'తిథి భోజనం'లో భాగంగా పిల్లలకు పౌష్టికాహారం, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అదనపు ఆహార పదార్థంగా మూడు రకాల కూరగాయలు, స్వీట్ , మిర్చి, బిర్యాని అందజేశారని తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆహార పదార్థాలతో సప్లమెంటరీ న్యూట్రిషన్ల ద్వారా విద్యార్థుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం పోషణ్' కార్యక్రమంలో భాగంగా 'తిథి భోజనం' అమల్లోకి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన భారతీయ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మీనర్సయ్య ఆదేశాల మేరకు శనివారం పోలీసు ఆఫీసర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనంగా అమలులోని వచ్చిన చట్టాలు భారతీయ న్యాయ సంహిత- 2023, భారతీయ నాగరిక్ సురక్షా సనిత్ - 2023, భారతీయ సాక్ష అధినియం 2023 గురించి నింధితుడిని అరెస్ట్ చేసే విధానం గురించి క్లుప్తంగా పబ్లిక్ పాసిక్యూటర్ యం.డి రహిమోద్దిన్, బూసారం రాజేశ్వర్ గౌడ్ వివరంగా తెలిపారు. సమావేశంలో నిజామాబాద్ డివిజన్ ఎపిపి రాజ వెంకట్ రెడ్డి, సిఐలు శ్రీనివాస్ రాజు, యన్. సురేష్ కుమార్, బి. శ్రీనివాస్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి. దిలీప్ టౌన్ యస్ఐలు పాల్గొన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మినర్సయ్య నేరస్తులకు శిక్షపడేటట్లు అవలంభించవలసిన మెళకువలను తెలిపారు. సమావేశంలో బంటు వసంత్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రానికి చెందిన నాగేష్ మెదడు సంబంధిత సమస్య వల్ల హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వెళ్ళగా విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి స్వయంగా నిమ్స్ హాస్పిటల్ ను సందర్శించారు. వైద్యం అందేలా కృషి చేసి, ఆయన మామ పొలింగ్‌కు లక్ష 20 వేల ఎల్‌ఓసీని అందించారు.

నలంద ప్రీ స్కూల్లో ఫ్రూట్స్‌డే ఫెస్టివల్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపాలిటీ పరిధిలో మామిడిపల్లి నలంద ప్రీ స్కూల్‌లో శనివారం ఫ్రూట్ డే ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఫ్రూట్ ఫెస్టివల్‌లో నర్సరీ, పిపివన్, పి పిటు విద్యార్థులు రకరకాల పండ్లను తీసుకువచ్చి, పండ్ల రంగులను పోలీ వస్త్రాలంకరణ లో రావడంతో చూడ ముచ్చటగా చూపారులను ఆకర్షించారు. పండ్ల యొక్క ప్రాముఖ్యతలు వాటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వచ్చిన తల్లిదండ్రులకు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు సౌమ్య, జ్యోతి, అరుంధతి, మమత, శ్రావణి, నవనీత అపూర్వ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో ఉపాధ్యాయ సమావేశం...

నలంద ఒలంపియాడ్ స్కూల్ 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులు వారి పిల్లల చదువులో ప్రణాళిక, స్కూలు అకాడమిక్స్ గురించి తెలుసుకున్నారు, తల్లిదండ్రులు తమ పిల్లలు వివిధ సబ్జెక్టుల్లో ఏ విధంగా ఉన్నారో? అడిగి తెలుసుకొని ఇంకా మెరుగైన ఫలితాలకు కృషి చేయాలని సూచనలు ఇచ్చారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఆధునిక విద్య ప్రమాణాలను పాటించి విద్యనభ్యసించడం ఎంతో గర్వకారణం అని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఒలంపియాడ్ ఉపాధ్యాయ బందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఫ్రూట్స్ డేలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శనలో సాలూర విద్యార్థుల ప్రతిభ


బహుమతులను అందుకుంటున్న సాలూర విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్

జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ పోటీలలో సాలూర జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు వారు ప్రదర్శించిన విభాగంలో ప్రతిభచూపి బహుమతులు సాధించారు. రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో 9వ తరగతి విద్యార్థి శశాంక్, వద్ధులకు సులువుగా నడవడానికి, నిలబడిన చోట విశ్రాంతి తీసుకున్నా అనువైన వాకర్ తయారుచేసి హర్షవర్ధన్ బహుముతులు సాధించారు. ద్యార్థులు మొదటి బహుమతి సాధించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన వాటిని ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు. బహుమతి సాధించిన విద్యార్థులకు సాలూర మండల ఎంఈఓ రాజీమంజుష అభినందించారు. గైడ్ టిచర్ లు రుద్రా సంతోష్ కుమార్ యాదవ్, విఠల్ కాంబ్లే, లింబగిరి జ్యోత్స్న, విజయలక్ష్మి విద్యార్థులకు సహాయం అందించారు.

పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

నవతెలంగాణ-మెండోర

మెండోర మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను ఎంపిడిఓ వనజ ప్రచురించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారుల సమక్షంలో జాబితాను ప్రదర్శించి గోడపై అతికించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బెస్ట్ స్కూల్ అవార్డుకు ఎంపికైన లిల్లీపుట్ పాఠశాల

నవతెలంగాణ-ఆర్మూర్

హైదరాబాద్ పట్టణంలోని జూబ్లీహిల్స్‌లో ఈటిటెక్ ఆధ్వర్యంలో ది బెస్ట్ స్కూల్ ఎంపిక కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆర్మూర్ పరిధిలోని లిల్లీపుట్ పాఠశాల ది బెస్ట్ స్కూల్ అవార్డును అందుకుంది. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ ఈ కార్యక్రమానికి హాజరై అవార్డును అందుకున్నారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ.. తమ స్కూల్ ది బెస్ట్ స్కూల్‌గా ఎంపిక కావడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ప్రతి కార్యక్రమంలో అన్నిట్లో ముందంజగా ఉంటుందని, ప్రతి కార్యక్రమాన్ని ఎంతో నైపుణ్యంగా నడిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈటి టెక్ ఎక్స్ అతిథులు పాల్గొన్నారు.



బెస్ట్ స్కూల్ అవార్డును అందుకుంటున్న లిల్లీపుట్ పాఠశాల

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | డిసెంబర్ 08, 2024 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్‌కి విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ (నందిపేట్)



ఈనెల 5న తిరుమన్‌పల్లి పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఇందులో భాగంగా నందిపేట్ మండలంలోని బాద్గుణ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థి కే.ప్రణీత్ ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు ఎం.భోజన్న తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లిలో ఈనెల 9 నుంచి 11 వరకు ఆల్ఫోర్స్ స్కూల్‌లో నిర్వహిస్తారని పిడి దామెర సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు టీపీటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ-కామారెడ్డి

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలకు టిపిటిఎఫ్ రాష్ట్ర శాఖ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10 నుంచి చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) సంపూర్ణ మద్దతును వస్తుందన్నారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా 19,360 మంది ఉద్యోగులు పనిచేస్తురని తెలిపారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి పనిచేస్తున్నప్పటికీ, పనికి తగిన వేతనం లభించడం లేదన్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. మినిమం టైంస్కేలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె విజయవంతానికి టిపిటిఎఫ్ మండల జిల్లా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

హామీలను నిలబెట్టుకోవడంలో నిర్లక్ష్యం

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు అన్నారు. శనివారం వ్యకాస జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారం ఎక్కిన తర్వాత బుట్ట దాఖలు చేస్తున్నారు. నేటికీ 50 శాతం మందిపైగా దేశంలో ఇల్లు లేని వాళ్ళు ఉన్నారుని, అందరికీ ఇల్లులు కట్టిస్తామని మాటలు తప్ప చేతల్లో లేదని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు కేంద్ర ప్రభుత్వం 5 లక్షలు ఉచిత రుణం ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ఇదే రేషియోలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 10 లక్షలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల ఊసెత్తడంలేదని తెలిపారు. గహలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2500, వంద రోజుల్లో నాలుగు వేల రూపాయలు పింఛన్ ఏమయ్యాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ భవిష్యత్తులో సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతుందని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొర్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నర్ర శంకర్, గోళం లక్ష్మి, నాగుల గోవర్ధన్, సహాయ కార్యదర్శి చంద్రకాంత్, లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు సాయిలు, అశోక్, సూరి, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్ది వెంకట్రాములు

ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై గ్రామ కార్యదర్శులకు తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెంట్ శ్రీనివాస్, ఎంపీవో రఫీ హైమద్ కార్యదర్శులకు ఇందిరమ్మ యాప్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఈ యాప్‌లో కుటుంబ సభ్యుల పేర్లు, ఖాళీ స్థలం, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారిని గుర్తించాలని వారు కార్యదర్శులకు సూచించారు. ఈ యాప్ ద్వారా నిరుపేదలైన ఇండ్లు లేని వారిని గుర్తించి, ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. సమావేశం అనంతరం మండల కేంద్రంలోని కొన్ని గహాలను వారే స్వయంగా సర్వే చేశారు. ఇందిరమ్మ యాప్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కార్యదర్శులకు అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ



ర్యాలీ చేపట్టిన విద్యార్థులు, పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు, ఆంగ్ల మధ్యమం పాఠశాలలో వైఆర్‌జి హెల్త్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో ర్యాలీ శనివారం నిర్వహించారు. ఇటీవల ఎయిడ్స్ వ్యాధిపై రంగోలి పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ సేవకురాలు కావేరి మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ ఎయిడ్స్ వ్యాధి సోకినట్టు నిర్ధారణ అయితే సరైన మందులు వాడితే నయమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు, లక్ష్మీనారాయణ, మోహన్, సువర్ణ, ఉష ఉపాధ్యాయ బృందం, బాల, బాలికలు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

నవతెలంగాణ-కామారెడ్డి

కటాఫ్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా బీడీ కార్మికులకు రూ.4016 జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 11న కామారెడ్డిలో నిర్వహించనున్న కార్మికుల ర్యాలీకి పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు సిద్దిరాములు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా ఉంటుందని, దీనికి కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామల, అన్ని బీడీ కంపెనీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆపదలో ఉన్న మహిళకు ఆర్థిక సహాయం

- ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం

నవతెలంగాణ సిరికొండ


ఆర్థికసాయం అందజేస్తున్న ఆదివాసీ నాయకపోడ్ సేవాసంఘం సభ్యులు

మండలంలోని ముషీర్ నగర్ గ్రామానికి చెందిన స్రవంతి ఆపదలో ఉందని తెలుసుకుని ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం సభ్యులు శనివారం ఆర్థిక సహాయం అందించారు. పది రోజుల క్రితం నాలుగవ తరగతి చదువుకుంటున్న స్రవంతి కూతురు రుచిత అనారోగ్యంతో మరణించింది. రుచిత తండ్రి పాప గర్భంలో ఉన్నప్పుడే ప్రమాదంలో మరణించారు. పాప కూడా మరణించడంతో తల్లి ఒంటరి అయిపోయింది. ఆమె దీన పరిస్థితి, పేదరికాన్ని వాట్సాప్, సోషల్ మీడియా మధ్యమాల్లో చూసి, ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం సభ్యులు తలాకొంత వేసుకుని అరవై రెండు రూపాయలను ఆర్థిక విరాళాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ మాట్లాడుతూ ఆదివాసీ నాయకపోడ్ కులానికి చెందిన మహిళ ఆపదలో ఉన్నదని తెలిసిన వెంటనే నాయకపోడ్ కులస్తులు, ఉద్యోగులు, యువకులు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మూడ అశోక్ , ప్రధాన కార్యదర్శి కోసేదుగు రవి , యువ నాయకుడు ధోని, మోహన్, గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

బాపూజీ వచనాలయం పాలకవర్గ ఎన్నికల్లో సారా, మద్యం ముస్తేదార్లు

- మాజీ కౌన్సిలర్, బాపూజీ వచనాలయం సభ్యులు కోనేరు సాయికుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

బాపూజీ వచనాలయంలో పాలకవర్గం ఎన్నికల్లో సారా, మద్యం ముస్తేదార్లు పోటీ చేయడం అనేక అనుమానాలకు దారితీస్తుందని మాజీ కౌన్సిలర్, బాపూజీ వచనాలయం సభ్యులు కోనేరు సాయికుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల నెల 8న ఆదివారం జరిగే బాపూజీ వచనాలయం పాలవర్గ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి తాను నామినేషన్ వేయగా కొత్తగా బైలాస్ (నియమావళి)లో లేని ఒక నిబంధనను ఐదు సంవత్సరాలు, రెండు సంవత్సరాలు సభ్యుడిగా సీనియారిటీ ఉన్నవారు మాత్రమే పోటీ చేయాలని తన నామినేషనను తిరస్కరించారని తెలిపారు. దీంతో తెలంగాణ ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించగా హైకోర్టు విచారణ జరిపి నాలుగు వారాల్లోగా పూర్తి సమాచారంతో హాజరు కావాలని బాపూ వచనాలయం కార్యదర్శి, ఎన్నికల అధికారికి హైకోర్టు నోటీసులు పంపించిందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బాపూజీ ఎన్నికల అధికారిని కలిసి నాలుగు వారాల పాటు ఎన్నికలు వాయిదా వేయాలని కోరామన్నారు. ఈ స్థలం స్వాతంత్ర్య సమరయోధులు కీర్తిశేషులు గుక్మారెడ్డి నిజామాబాద్ నగరంలో పేదలు, నిరుపేద విద్యార్థుల కోసం బాపూజీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి, కార్యదర్శిని నియమించి ఒక నియమావళిని రూపొందించి ఐదు సంవత్సరాలకు 19 మందితో కార్యవర్గం నియమావళిని రూపొందించారన్నారు. శాశ్వత సభ్యత్వంకు రూ.1,100, సాధారణ సభ్యత్వం రూ.10 నిర్ణయించారని తెలిపారు. దానిని ఈ కొత్తగా వచ్చిన పాలక వర్గం శాశ్వత సభ్యత్వం 3,750లకు, సాధారణ సభ్యత్వం 1,100లకు పెంచారని అన్నారు. ఈ గ్రంథాలయాన్ని కూల్చివేసి, కొత్త భవనం నిర్మాణం పేరిట వ్యాపార సముదాయాన్ని నిర్మించి అసలు లక్ష్యం నీరుగార్చారన్నారు. తమ స్వార్థ ప్రయోజనాలకోసం నవీపేట్ నుండి సారా సిండికేట్, మద్యం మాఫియా లాంటి దిగ్గజాలను ఇప్పుడున్న పాలకవర్గం ప్యానెల్లో చేర్చారని విమర్శించారు. తాను నామినేషన్ వేస్తే వారి స్వార్థ ప్రయోజనాలు బయట పెడతాననే ఉద్దేశంతో నామినేషన్ తిరస్కరించారన్నారు. లైబ్రరీ పరిరక్షణకు మరో ఉద్యమం చేయాల్సిన పరిస్థితి వస్తే ఉద్యమం తప్పదని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సెలవు రోజులు మినహాయించాలి

నవతెలంగాణ-మాచారెడ్డి(దోమకొండ)

మాచారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గోపి బాబుకు ఆయా గ్రామల పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిలు స్వామి, దర్శనం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రభుత్వ సెలవు రోజులలో సర్వే చేయబోమని కోరుతూ వినతిపత్రం అందజేశామని, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు జీవన్, సుధీర్ రవి, రాజ్, చైతన్య, నాగరాజు, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

- జిల్లా ఇంటర్ విద్యఅధికారి రవికుమార్, కళాశాలు ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమయపాలనను పర్యవేక్షించారు. విద్యా బోధనను తరగతి గదులలో స్వయంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బందితో సమావేశ మయ్యారు. సమయ పాలన పాటిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ 2024 - 25 విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలకు అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా బోధన చేసి మంచి ఫలితాలను సాధించాలని ఆదేశించారు. ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంతోపాటు విద్యను అభ్యసించడంలో వెనుకబడిన బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వారు కూడా ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. కళాశాలలో గ్రంధాలయం, సైన్స్ ప్రయోగశాలలు నిర్వహణ కోసం నిధులు సమకూర్చడం జరుగుతుందని అన్నారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. కళాశాలకు ఆలస్యంగా వచ్చిన అధ్యాపకులు, సిబ్బంది పై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ చంద్ర విఠల్ తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బీ)గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

చీఫ్ మినిస్టర్ కప్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-కామారెడ్డి

చీఫ్ మినిస్టర్ కప్ 2024 గ్రామపంచాయతీ లెవెల్‌లో గర్గుల్ గ్రామపంచాయతీ క్రీడలను జడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాలలో జిల్లా డివైస్-ఎస్ఓ జగన్నాథన్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అనే విషవృక్షాన్ని పెకిలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

నవతెలంగాణ-కంఠేశ్వర్


బహుమతులు అందజేస్తున్న జిల్లా జడ్జి

సమాజంలో అవినీతి అనే విషవృక్షాన్ని పెకిలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. దేశ అభివృద్ధికి అవినీతి అనేది ఒక అడ్డుగోడ అని, దానిని తొలగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను న్యాయమూర్తి అందజేశారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏసీబీ కేసుల్లోని ఉత్తమ ఫిర్యాది దారులకు సన్మానించారు. కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులు ఉమాశ్రీ, అక్షర, దుబ్బ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అక్షర తదితరులు బహుమతులు అందుకున్నారు. అవినీతి నిరోధక శాఖకు సహకరించిన ఫిర్యాదుదారులు, బాధితులు జిమ్ శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్ సైతం కు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నిజామాబాద్ జగన్ మోహన్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ రాజా వెంకట రెడ్డి, ఏసీబీ ఇన్స్ పెక్టర్లు నగేష్, శ్రీనివాస్, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి


సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

మండలం లోని ధర్మారం (బీ) గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా సందర్శించి తనిఖి చేశారు. తనిఖీ వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకష్ణ, యంపిఓ శ్రీనివాస్ గౌడ్‌లను అడిగి తెలుసుకుని పలు సూచనలు సలహాలను అందజేశారు. గ్రామంలో జరుగుతున్నందున ఇందిరమ్మ సర్వేను నిశితంగా పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ గృహాల వెరిఫికేషన్ పరిశీలన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి త్వరలో నిర్మించనున్న ఇందిరమ్మ గహాల వెరిఫికేషన్‌ను ఇందల్ వాయి మండలంలోని గంగారం తండా పరిధిలోని మాక్లూర్ తండాలో శనివారం అడిషనల్ కలెక్టర్ అంకిత్, మండల పరిషత్ అభివద్ధి అధికారి లక్ష్మారెడ్డితో కలిసి అకస్మికంగా సందర్శించారు. వివరాలను, నమోదు ప్రక్రియను పరిశిలించారు. అనంతరం పలు సూచనలు సలహాలను అందజేశారు. ఆయన వెంట ఎంపిఓ రాజ్ కాంత్ రావు, పంచాయతీ కార్యదర్శి ధర్మవరం సింహాచలం, కారోబార్ శ్రీనివాస్ ఉన్నారు.

జిల్లాకు ఏడు నూతన 108 వాహనాల కేటాయింపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాకు ఏడు నూతన 108 వాహనాలను కేటాయించారని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాకు ఏడు 108 వాహనాలను ధర్పల్లి, ఇందల్ వాయి, జక్రాన్‌పల్లి, రుద్రూర్, ఎడపల్లి, పోతంగల్, సాలూర మండలాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. కావున ఆయా మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్‌వో తెలిపారు.

11న ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి చంద్రభాన్ నాయక్ సమక్షంలో ఈనెల 11న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిజామాబాద్, (బోర్గాం-పి) లో ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ ఎండి చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు. వాహనాల వివరాలు కావలసినవారు బోర్గాంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సందర్శించి తెలుసుకోవాలని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారులను గుర్తించాలి

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ గంగసాగర్ పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశించారు. శనివారం అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై పంచాయతి కార్యదర్శిలకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరుపట్ల హర్షం

- సీఎం, సలహాదారు షబ్బీర్ అలీకి పాలాభిషేకం

నవతెలంగాణ-కామారెడ్డి

షబ్బీర్‌అలీ కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ అన్నారు. శనివారం ప్రభుత్వ సలహాదారు, ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రూ.27 కోట్లను ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సీఎంతో మాట్లాడి మంజూరు చేయించారని పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణ ప్రజలు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఊర్దొండ వనిత రవి, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అకాడమీ నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన స్పోర్ట్స్ అకాడమీ కార్యవర్గం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని 'భూదేవి ఇండోర్ స్టేడియం' నిర్వహణ బాధ్యతలో భాగంగా శనివారం ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ' నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి తెలిపారు. అకాడమీ చైర్మన్‌గా నునుకొండ అంజయ్య, అధ్యక్షులుగా కబడ్డీ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా చిల్క దినేష్, కోశాధికారిగా కంచు నరేష్, ఉపాధ్యక్షులుగా సుంకరి ప్రదీప్, ఎర్ర హరీష్, సంజీవ్ థామస్, గద్దల గంగారాం, సహకార కార్యదర్శులుగా గంగారాజు, లోక సుభాష్, టీ.నవీన్, కండెల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇలియాస్, అరవింద్, స్పోర్ట్స్ సెక్రటరీలుగా బి.సాయిలు, వర్క్ సెక్రటరీగా గోపి రాము, కార్యవర్గ సభ్యులుగా జక్కుల ప్రవీణ్, రఘు, ముస్కు శ్రీనివాస్, ఎజాస్,భార్గవిలతో పాటు సలహాదారులుగా టీ.సాయన్న, మోతే గంగారెడ్డి, చోటు, ఏలేటి రాములు, దాసరి నరేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను నోటీస్ బోర్డ్‌పై ఉంచాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెండెంట్ హెచ్.శ్రీనివాస్ గ్రామ కార్యదర్శులకు సూచించారు. 17 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతి గ్రామపంచాయతీ నోటీస్ బోర్డుపై అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలను అంటించాలని కార్యదర్శులకు ఆదేశించారు. రేపటి నుంచి గ్రామంలో అర్హులైన లబ్దిదారులను గుర్తించే పనిలో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

తల్లిదండ్రులను మర్చిపోవద్దు

- క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్



మాట్లాడుతున్న అల్జాపూర్ దేవేందర్

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులు వారి జీవితాల్లో ప్రధాన భూమిక పోషించిన తల్లిదండ్రులను మర్చిపోవద్దని క్షత్రియ ఇంజనీరింగ్ కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ అన్నారు.. ఎంబీఏ ఫ్రెషర్స్-డే ప్రభాత్-2024 సెలబ్రేషన్స్ శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీఏలో చేరిన విద్యార్థులు ప్రతినిత్యం కాలేజీకి హాజరై మేనేజ్‌మెంట్ స్కిల్స్‌ను అలవర్చుకొని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని అభిలషించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సేవ చేయాలని, వారికి ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాలని సూచించారు. తల్లి లాంటి భారతదేశానికి రుణపడి, దేశ సేవ చేయాలని, సమాజ అభివద్ధి కోసం తోడ్పడాలని అన్నారు. ప్రతి విద్యార్థి నైతిక విలువలతో జీవితాన్ని కొనసాగించాలని, తాము చేస్తున్న ఉద్యోగం లేదా వ్యాపారం ఏ రంగంలోనైనా నీతి, నిజాయితీతో కట్టుబడి ఉండాలని చెప్పారు. అప్పుడే జీవితానికి లక్ష సాధన సులభం అవుతుందని, అడ్డదారుల్లో ప్రయాణిస్తే జీవితం అధోగతి పాలవుతుందని విద్యార్థులకు ఉద్బోధించారు.

ప్రిన్సిపల్ ఆర్కే పాండే మాట్లాడుతూ.. విద్యార్థులకు ఒక ఆప్టిట్యూడ్ మాత్రమే సరిపోదని, ఆటిట్యూడ్ కూడా ముఖ్యమని చెప్పారు. అప్పుడే ఉద్యోగాల్లో రాణిస్తారని అన్నారు. నిరంతరం కళాశాలకు హాజరైతేనే విద్యార్థులకు మంచి నైపుణ్యాలు లభిస్తాయని అన్నారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్‌లో సీనియర్లు, జూనియర్ల మధ్య దూరాన్ని ఫ్రెషర్స్ డే ద్వారా తొలగించి వారిని అకాడమిక్‌గా దగ్గర చేసే కార్యక్రమంలో ఫ్రెషర్స్‌డే భాగమని వివరించారు. దీనివల్ల సీనియర్లు, జూనియర్లు కలిసి కెరీర్‌లో ముందుకు వెళ్లేందుకు సహకరించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ వేద ప్రకాష్, వివిధ విభాగాధిపతులు, ఎంబీఏ డిపార్ట్మెంట్ పాశం సుధాకర్, ప్రతిమ చావ్లా, ప్రవీణ, భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలువ పూడిక తీత

- సొంత ఖర్చులతో బాగుచేసుకున్న రైతులు

నవతెలంగాణ-బాల్కొండ


కాలువ పూడిక తీయించిన రైతులు

మండల కేంద్రంలోని వ్యవసాయ భూములకు నిజాంసాగర్ కెనాల్ ద్వారా హైదర్ కుంటలో నీళ్లు వచ్చేవి కొందరు ఆ కుంటలోకి వచ్చే కాల్వని కబ్జా చేయడంతో గత మూడు నాలుగు సంవత్సరాలుగా తమ పంట పొలాలు ఎడారిలా మారాయని, ఈ సమస్య పరిష్కారానికై రైతులు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. శనివారం రైతులందరూ సమిష్టి కృషితో తమ సొంత ఖర్చుల ద్వారా ఆ కాల్వను తిరిగి యధావిధిగా కుంటలోకి నీరు వచ్చేలా పూడిక తీసివేశారు. దీంతో మళ్ళీ ఆ కుంటకు పునర్జీవం పోసి అటు సాగునీరుకు, పాడి పశువులకు నీరు అందేలా సమకూర్చుకున్నారు. ఈ యాసంగితో పాటు ఎల్లకాలం ఈ కుంటలో నీరు సమద్ధిగా ఉంటూ బోర్లకు జీవం పోస్తుందని రైతులు మామిడి నరసయ్య, పాడితే సురేష్, బోజిగొల్ల అంజయ్య, కడతాల పెద్ద రాజేశ్వర్, అచ్చారం వినోద్ హర్షం వ్యక్తం చేశారు.